క్లుప్తంగా

గణనాథుని పూజలో బాలినేని



వినాయక పూజలో బాలినేని శ్రీనివాసరెడ్డి.

ఒంగోలు మెట్రో: స్థానిక కుట్టు బోయినపాలెంలో కుట్టు బోయిన గణేష్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులను వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగర మేయర్ గంగాడ సుజాత, వైఎస్సార్ పార్టీ నగర అధ్యక్షుడు కటారి శంకర్, క్రాంతి కుమార్, కార్పొరేటర్ తిరుపతిరావు పాల్గొన్నారు.

28 డివిజన్ కార్పొరేటర్‌కు బాలినేని పరామర్శ



పరామర్శిస్తున్న బాలినేని

ఒంగోలు సెంట్రల్: అనారోగ్యంతో బాధపడుతున్న 28వ డివిజన్ కార్పొరేటర్ భర్త, వైఎస్సార్ సీపీ నాయకుడు నీలం రాజు రాఘవను మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తాను అండగా ఉన్నానని భరోసా ఇచ్చారు. స్థానిక నాయకులు ఆయన వెంట ఉన్నారు.

జూనియర్ లైన్‌మెన్‌లకు న్యాయం చేయండి



ఎస్ఈకి వినతి పత్రం ఇస్తున్న యూనియన్ నాయకులు

ఒంగోలు టౌన్: విద్యుత్ ఉద్యోగుల ఒప్పందంలో జూనియర్ లైన్‌మెన్ గ్రేడ్‌2లకు అన్యాయం జరిగిందని వారికి న్యాయం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ జూనియన్ రీజియన్ అధ్యక్షుడు జీవీ రాగయ్య డిమాండ్ చేశారు. ఎస్ఈ కేవీజీ సత్యనారాయణకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. వివిధ డివిజన్ల నాయకులు జి.నరేష్, ఏ.చంద్రబాబు, జి.శ్రీనివాసులు, తాండవ కృష్ణ, తెల్ల వినయ్, మాకాని రవీంద్ర పాల్గొన్నారు.

ఇ- శ్రమ్‌లో నమోదు కావాలి



ఉప కార్మిక కమిషనర్ శ్రీనివాస్ కుమార్

ఒంగోలు సెంట్రల్: అసంఘటిత వలస కార్మికులు ఇ- శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని ఉప కార్మిక కమిషనర్ ఎస్. శ్రీనివాస్ కుమార్ కోరారు. ఇ- శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వారికి ప్రమాద బీమా, శాశ్వత అంగ వైకల్యం కలిగితే రూ. 2 లక్షలు ఆర్థిక సహాయం చేయాలని చెప్పారు. కార్మికులు వారి సమీపంలోని సచివాలయాల పరిధిలో లేదా సీఎస్సీ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని చెప్పారు. ఇ-శ్రమ్‌లో నమోదై, బియ్యం కార్డు లేకుంటే త్వరిత గతిన మంజూరు చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ అధికారి ఉదయ భాస్కర్ ఒక ప్రకటలో తెలిపారు. తక్షణమే స్పందించి ఇ- పోర్టల్‌లో నమోదు కావాలని కోరారు.

వ్యభిచార గృహంపై దాడి

ఒంగోలు టౌన్: నగరంలోని ఒక హాస్టల్ ఎదురుగా ఉన్న గృహంలో వ్యభిచారం గృహంపై దాడి చేసి నిర్వాహకుడితో పాటు పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. నగరంలోని మామిడిపాలెంలోని ఒక హాస్టల్ ఎదురుగా ఉన్న ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పక్కా సమాచారం అందుకున్న వన్‌టౌన్ ఇన్‌చార్జి సిఐ ఎస్.జగదీష్ సిబ్బందితో వెళ్లి దాడి చేసి పట్టుకున్నారు. వ్యభిచార కేంద్రాన్ని నిర్వహిస్తున్న వ్యక్తితో పాటు మహిళలను విటులను అరెస్టు చేశారు. సోమవారం మధ్యహ్నం ఆరునెలల క్రితం ఇక్కడ ఇంటిని బాడుగకు తీసుకొని వ్యభిచారం కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు అతను పోలీసుల వద్ద అంగీకరించాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



దశరాజుపల్లెలో మాట్లాడుతున్న బాలినేని శ్రీనివాసరెడ్డి



సంతనూతపాడు-బొడ్డువానిపాలెంలో హెల్త్‌క్యాంప్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు



నాగులుప్పలపాడు: వృద్ధురాలికి మందుల అందజేస్తున్న డాక్టర్ అశోక్, ఎంపీపీ అంజమ్మ, జడ్పీటీసీ రత్నభారతి

గ్రామాల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం



దశరాజుపల్లెలో ఉత్తమ సేవలు అందించిన వారికి బహుమతులు అందిస్తున్న బాలినేని



చీమకుర్తి: వృద్ధురాలికి కంటి అద్దాలను పెడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ, పక్కన ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

ఒంగోలు రూరల్: గ్రామాల్లో కార్పొరేట్‌స్థాయి వైద్య సౌకర్యాలు కల్పించిన ఘనత ఒక్క వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే చెందుతుందని ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. దశరాజుపల్లె సచివాలయ ప్రాంగణంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. పులిచర్ల శ్రీలక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కన్వీనర్‌గా ఒంగోలు తహసీల్దార్ పసుపులేటి మురళి వ్యవహరించారు. ఎమ్మెల్యే బాలినేని మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు సంయుక్తంగా నిర్వహించిన సర్వే ద్వారా అనుమానిత రోగులను గుర్తించారన్నారు. అనంతరం గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం ఆరోగ్య సంరక్షణకు విప్లవానికి నాంది పలికిందన్నారు. ఒంగోలు, కొత్తపట్నం బస్టాండు నుంచి దశరాజుపల్లె వరకు గతంలో రోడ్డు నిర్మాణం జరిగిందని.. అనంతరం రోడ్డు శిథిలావస్థకు చేరుకోగా రూ.30 లక్షలు విడుదల చేసి కొంతమేర రోడ్డు పూర్తి చేసినట్లు చెప్పారు. మిగిలిన రోడ్డు నిర్మాణం పూర్తి చేసేందుకు రూ.50 లక్షలు వెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపారు. జలజీవన్ మిషన్ పథకం కింద మల్లవరం నుంచి రెండున్న కిలోమీటర్ల దూరం నూతన పైపు లైన్ నిర్మాణం పూర్తి అయితే గ్రామంలో మంచినీటి సమస్య తీరిపోతుందని తెలిపారు. జిల్లా వైఎస్సార్ సీపీ పార్టీ అధ్యక్షుడు జంకె వెంకట రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వం పేదల అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తుందని ప్రభుత్వానికి అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. డీఎంహెచ్‌వో రాజలక్ష్మి, డిప్యూటీ డీఎంహెచ్‌వో మాధవీలత, తహసీల్దార్ పసుపులేటి మురళి, ఎంపీడీవో పి.అజిత, ఎంపీపీ పల్లపోలు మల్లిఖార్జునరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు పులిచర్ల చంద్రశేఖర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం బాలినేని శ్రీనివాసరెడ్డి లాంఛనంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. చేజర్లలో సేవలందించిన ఇరువురు ఏఎన్ఎంలకు బహుమతులు అందించారు. అనంతరం ఏపీఎం గోపీనాథ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చెక్కులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. కరవది పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సుందర్‌ప్రసాద్, డాక్టర్ ఎస్.వాణి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎంపీపీ మల్లిఖార్జునరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ చప్పిడి సోమశేఖర్, జెడ్పీటీసీ చుండూరి రవిబాబు, కరవది సొసైటీ చైర్మన్ వాకా కృష్ణారెడ్డి, దశరాజుపల్లె వైఎస్సార్ సీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ పులిచర్ల శ్రీలక్ష్మి, వలేటివారిపాలెం సర్పంచ్ నలమోతు ఉషారాణిరాఘవరావు, కరవది దేవరపల్లి కోటేశ్వరావు, వైఎస్సార్ సీపీ నాయకులు సుబ్బారావు, ఏపీఎం గోపినాథ్, ఏఈపీఆర్ శేషగిరి, ఎంపీహెచ్ఈవో కృష్ణారెడ్డి, దశరాజుపల్లె కార్యదర్శి రేవతి, కళ్యాణి పాల్గొన్నారు.

చీమకుర్తి: ప్రజలందరి సంపూర్ణ ఆరోగ్యమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. మంగళవారం చీమకుర్తి మండలంలోని చినరావిపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సీఎం ఆదేశాల మేరకు ఇప్పటికే గ్రామంలో ఇంటింటికీ తిరిగి వైద్యసిబ్బంది ఆరోగ్య వివరాలను సేకరించారని, వారిలో అనారోగ్యంగా ఉన్న వారికి ప్రత్యేక డాక్టర్లచే ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలను చేయించుకోవాలన్నారు. ప్రజల శ్రేయస్సు, సంక్షేమం గురించి నిరంతరం ఆలోచించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించేందుకు ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ, టీజేఆర్ సుధాకర్‌బాబు కూడా డాక్టర్లచే వైద్య పరీక్షలను చేయించుకున్నారు. రోగులకు కావాల్సిన మందులను ఉచితంగా వారి చేతుల మీదుగా అందించారు. ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, పార్టీ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు దాసరి లక్ష్మీనారాయణ, కత్తి రమణారెడ్డి, సచివాలయం సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

బొడ్డువానిపాలెంలో..

సంతనూతలపాడు మండలం బొడ్డువానిపాలెంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ప్రారంభించారు. రోగులకు మందులను పంపిణీ చేశారు. స్థానిక ఎంపీపీ బి.విజయ, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, పార్టీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ దుంపా యలమందారెడ్డి, నల్లూరి రాధ, స్థానిక పార్టీ నాయకులు, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: గ్రామ స్థాయిలో రోగాలతో ఏ ఒక్కరూ బాధపడకూడదని ముఖ్యమంత్రి చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చాలా బృహత్తరమైనదని వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్టు స్టేట్ స్పెషల్ ఆఫీసర్ డా. యాదల అశోక్ బాబు అన్నారు. జగనన్న ఆరోగ సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం అమ్మనబ్రోలులో నిర్వహించిన వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ యాదల రత్నభారతితో కలిసి పరిశీలించిన అనంతరం అశోక్ మాట్లాడుతూ పెద్ద వ్యాధులను కూడా ఆరోగ్యశ్రీలో ఉచితంగా చేర్చి పేదలకు దైవంగా మారిన ముఖ్యమంత్రి నేడు గ్రామాల్లో ప్రజానీకం ఆరోగ్యంగా ఉండాలని చేపట్టిన ఈ కార్యక్రమం చాలా గొప్పదన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు అంగన్‌వాడీల ద్వారా అందించే పౌష్టికాహార ఏర్పాట్లను కృష్ణారెడ్డి అంజమ్మ, జెడ్పీటీసీ యాదల అశోక్ బాబు రత్నభారతి దంపతులు, పార్టీ మహిళా నాయకురాలు దారా పద్మజ పరిశీలించారు. అనంతరం ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ రత్నభారతి చేతుల మీదగా మందులు అందజేశారు. కార్యక్రమంలో లిడ్ క్యాప్ స్టేట్ డైరెక్టర్ కంచర్ల సుధాకర్, సర్పంచ్ బత్తుల రవీణ, పల్లెర్ల అంజిరెడ్డి, చిన్నం సురేష్, ఎంపీటీసీ పాద పవన్, కాట్రగడ్డ శ్రీను, కోయి హనుమయ్య, షేక్.సల్మా, కొండయ్య, ఉన్నం శ్రీనివాసరావు, ఎంపీడీవో జయమణి, తహసీల్దార్ సుజన్ కుమార్, వైద్యులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

భవ్యశ్రీ మరణంపై భగ్గుమన్న బీసీ సంఘాలు



బీసీ ప్రకాశం జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా

ఒంగోలు: చిత్తూరు జిల్లాలో భవ్యశ్రీ మరణానికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని బీసీ సంఘాలు ధ్వజమెత్తాయి. ఈ మేరకు మంగళవారం స్థానిక ప్రకాశం భవనం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం బీసీ యువజన పార్టీ రాష్ట్ర సమన్వయ సారధి మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ భవ్యశ్రీని హత్యచేసిన నిందితులను కాపాడుతున్న పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పలు సంఘాల నేతలు ఏపీ తన్నీరు ఆంజనేయులు, ధరణికోట లక్ష్మీనారాయణ, కరువది సుబ్బారావు, పేరం సత్యం తదితరులు మాట్లాడారు. భవ్యశ్రీ కుటుంబానికి రూ. 20 లక్షలు, అయిదు ఎకరాల భూమి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. చావలి సుధాకర్, గజేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఇదే అంశంపై భారత్ చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మిరియం శ్రీనివాసులు, కుమ్మరి సత్యం, ఇస్తర్ల శంకరయ్య, పులివెంకట్రావు, ఎం.రాజు, అప్పారావు, గోపీకృష్ణ, నక్క రమేష్ పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు మైనంపాడు విద్యార్థినులు



రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారిణిలు

చీమకుర్తి: అండర్-14 బాలికల విభాగంలో సంతనూతలపాడు మండలం మైనంపాడు ప్రభుత్వ హైస్కూలుకు చెందిన ఇద్దరు క్రీడాకారిణిలు రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ టి.రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టి.మనోజ, ఏ.లోహిత ఎంపికైన వారిలో ఉన్నారు. స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీల్లో ఎంపికైన వీరు త్వరలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీల్లో ప్రకాశం జిల్లా తరఫున పాల్గొంటారు. గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ గొడుగు మస్తాన్, హెచ్ఎం, టీచర్లు అభినందించారు.

పశుపోషణ లాభదాయకంగా ఉండాలి



మాచవరంలో పశువుల రైతులతో జేడీ బేబీరాణి

నాగులుప్పలపాడు: పశువులు పోషించే రైతులు తమ పోషణ లాభదాయకంగా చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా.బేబీరాణి అన్నారు. మాచవరంలో సర్పంచ్ ఇనగంటి వెంకట రమణారెడ్డి సీతారావమ్మ అధ్యక్షతన జరిగిన పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో పాల్గొన్న జేడీ రైతులను ద్దేశించి మాట్లాడారు. పశువులకు సీజనల్‌గా వచ్చే వ్యాధులను గుర్తించి నయం చేసుకోవడం ద్వారా పాల దిగుబడి పెరిగి రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 24 సాధారణ వ్యాధులు, 8 గర్భకోశ చికిత్సలు అందించి 35 దూడలకు నట్టల నివారణ మందులు అందించారు. అమ్మనబ్రోలు పశువైద్యులు జీవీ సురేఖ, సహాయకులు సురేష్, ప్రసన్న పాల్గొన్నారు.

ఆర్కెటెక్ట్‌పై నైపుణ్యంతో విజయం



విద్యార్థులకు వివరిస్తున్న ఎండీ ప్రసన్నకుమార్

ఒంగోలు సెంట్రల్: సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు ఆర్కెటెక్ట్‌లో టాప్ స్కెచ్ ఆఫ్ ప్లగ్ ఇన్‌లో నైపుణ్యం సాధిస్తే విజయం సొంతం అవుతుందని ఇంజినీరింగ్ క్యాడ్ సెంటర్ మెనేజింగ్ డైరెక్టర్ ఎస్. ప్రసన్నకుమార్ అన్నారు. పేస్ కళాశాలలో మంగళవారం సివిల్ ఇంజినీరింగ్ విభాగం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ జీవీకే మూర్తి, సీనియర్ ట్రైనర్ తేజ, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఆఫైర్ అడ్మిషన్స్ డాక్టర్ వీరాంజనేయులు, ఏఓ రమణ బాబు, సివిల్ విభాగాధిపతి గణేష్ నాయుడు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గిరిజన విద్యార్థులు



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన గిరిజన విద్యార్థులు

పుల్లలచెరువు: పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు. అందుకు ఉదాహరణే గారపెంట గిరిజన గూడెం విద్యార్థులు. ఇటీవల ఉమ్మడి జిల్లా పరిధిలో జరిగిన అథ్లెటిక్స్ అండర్-14లో పరుగు పందెంలో గారపెంట గిరిజన గూడెంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అరుణ, శ్వేతలు పరుగు పందెంలో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు వ్యాయమ ఉపాధ్యాయులు గౌతమి తెలిపారు. వీరిని హెచ్ఎం, పీడీ, ఉపాధ్యాయులు, గూడెం పెద్దలు అభినందించారు.

జిల్లా వాసికి రాష్ట్ర స్వర్ణ పథకం



కర్ణాట రాష్ట్రంలో స్వర్ణ పథకం అందుకుంటున్న ప్రణవి

కొత్తపట్నం: కొత్తపట్నం మండలం, రంగాయపాలెం పంచాయతీ, వలసపాలెనకు చెందిని ద్వారం ప్రణవి స్వర్ణ పతం సాధించింది. సెప్టెంబర్ 28 నుండి అక్టోబర్ 2 వరకు కర్ణాక రాష్ట్రంలో జరిగిన రెండో కర్ణాటక రాష్ట్ర ఓపన్ స్పోర్ట్స్ పిస్టల్ షూటింగ్ చాంపియన్‌షిప్ విభాగంలో మహిళా సీనియర్, యూత్ కేటగిరీ విభాగంలో మూడు బంగారు పథకాలు సాధించింది. ప్రశంస పత్రాలు, రూ.25 వేల నగదు పంపిణీ చేశారు.

సారా కేసులో జైలు శిక్ష

ముండ్లమూరు/దర్శి: అక్రమంగా సారాయి తయారు చేసి విక్రయాలకు పాల్పడిన నేసులో నిందితుడు మేకల చిన వెంకటేశ్వర్లుకు ఏడాది జైలు శిక్షతో పాటు రెండు లక్షల జరిమానా విధిస్తూ దర్శి జేఎఫ్‌సీఎం కోర్టు మేజిస్ట్రేట్ మంగళవారం తీర్పు వెలువరించినట్లు ఎస్ఈబీ సీఐ సుందరామయ్య తెలిపారు. మండలంలోని పులిపాడు గ్రామానికి చెందిన మేకల వెంకటేశ్వర్లుపై 2019 జూలై 29న పది లీటర్లు సారాయి పట్టుబడగా కేసు నమోదైనట్లు తెలిపారు. ఆ కేసులో నేరం రుజువు అయినందున న్యాయమూర్తి శిక్ష ఖరారు చేసినట్లు సీఐ తెలిపారు.

ఎమ్మార్పీఎస్ కార్యాలయం ప్రారంభం

కంభం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ కార్యాలయాన్ని స్థానిక ఎస్ఐ పులి రాజేష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ పానుగంటి షాలెంరాజు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామన్నారు. భవిష్యత్తులో ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీలు వేసి ఎస్సీ వర్గీకరణతో పాటు మాదిగల సమగ్రాభివృద్ధి కోసం మరో పోరాటానికి సిద్ధమవనున్నట్లు స్పష్టం చేశారు. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, ఆనంద్, రఫీ, ఎమ్మార్పీఎస్ నాయకులు జయరాజ్, మనోజ్, రమేష్ పాల్గొన్నారు.

గుండెపోటుతో డ్రైవర్ మృతి

త్రిపురాంతకం: త్రిపురాంతకానికి వాటర్ ట్యాంకుల లోడుతో వచ్చిన లారీ డ్రైవర్ వాటిని దింపే క్రమంలో గుండెపోటుకు గురై మృతి చెందాడు. వివరాలు.. నంద్యాల జిల్లా కోవెలకుంట్లకు చెందిన బోయ సుదర్శన్ (45) నంది పైపులు వాహనానికి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సుదర్శన్ లారీలోని వాటర్ ట్యాంకులను దింపేందుకు తాళ్లు ఊడదీసే క్రమంలో గుండెపోటుకు గురయ్యాడు. వెంటనే స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అందించగా వారు వచ్చేలోపే మృతి చెందాడు. అతడి యజమాని, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

రోడ్డు ప్రమాదంపై డీఎస్పీ విచారణ

మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని రీడింగ్ రూమ్ సెంటర్‌లో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంపై డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి మంగళవారం విచారణ చేపట్టారు. వివరాలు.. దోర్నాల మండలం యడవల్లికి చెందిన కాశిరెడ్డి ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో రీడింగ్‌రూము సెంటరులోని కందుల ఓబులరెడ్డి హాస్పిటల్ వద్దకు తన బైక్‌పై వస్తూ ఎదురుగా వస్తున్న మరో బైక్‌ను ఢీకొట్టాడు. ఆ బైక్‌పై పట్టణానికి చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లు ఉన్నారు. ఈ ప్రమాదంపై డీఎస్పీ విచారణ చేపట్టారు. పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న కాశిరెడ్డితో మాట్లాడాడు. డీఎస్పీ మాట్లాడుతూ.. సీసీ ఫుటేజ్ తెప్పిస్తున్నామని, విచారణ నివేదికను ఉన్నతాధికారులకు పంపుతానని చెప్పారు.

ఇ- క్రాప్ బుకింగ్ పరిశీలన

కురిచేడు: మండలంలోని పడమర వీరాయపాలెంలో పంట నమోదును తహసీల్దార్ యం. జ్వాలా నరసింహం, వ్యవసాయాధికారి పి. మధుబాబు మంగళవారం పరిశీలించారు. వీఆర్వో, వీఏఏలు పాల్గొన్నారు.

మళ్లీ జగనే ఎందుకు కావాలి..?



పార్టీ నాయకులు, కన్వీనర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

చీమకుర్తి: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్ళీ ఎందుకు కావాలి? నాడు చంద్రబాబు ప్రజలకు చేసిన అన్యాయం, నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వివరిద్దామని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు పార్టీ నాయకులకు అవగాహన కల్పించారు. సోమవారం రాత్రి ఒంగోలులోని తన కార్యాలయంలో నియోజకవర్గంలోని కన్వీనర్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి, నియోజకవర్గాల వారీగా చేసిన పనులపై ప్రజలకు తెలియజెప్పాలని, దాని ద్వారా మళ్ళీ జగన్ మోహన్‌రెడ్డినే సీఎంగా ఎందుకు గెలిపించుకోకూడదో వివరించే కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈనెల 4న సంతనూతలపాడులో, 5న మద్దిపాడు మండలంలోని మల్లవరంలోని వైఎస్సార్ విజయ భవనంలో, 6న నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడులోని పార్టీ కార్యాలయంలో, 7న చీమకుర్తి బూచేపల్లి కల్యాణ మండపంలో పార్టీ నాయకులకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కన్వీనర్‌లు పోలవరపు శ్రీమన్నారాయణ, దుంపా చెంచిరెడ్డి, క్రిష్టిపాటి శేఖరరెడ్డి, కే.సుధాకర్, ఇతర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

న్యాయనిర్ణేతగా ఉపాస్ డాక్టర్



కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఉపాస్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ శ్రీనివాసులు

ఒంగోలు అర్బన్: ఉపాస్ హాస్పిటల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, ల్యాపరోస్కోపిక్ సర్జన్‌డాక్టర్ ఉప్పలపాటి శ్రీనివాసులుకు అరుదైన గౌరవం దక్కింది. సెప్టెంబర్ 27 నుంచి 30వ తేదీ వరకు బెంగళూరులో జరిగిన ఇంటర్నేషనల్ ఏసియన్-పసిఫిక్ కాన్ఫరెన్స్‌కు హాజరై సర్జన్‌ల కాన్ఫరెన్స్‌లో న్యాయ నిర్ణేతగా వ్యవహరించడం గర్వించదగిన విషయమని మంగళవారం ఉపాస్ వైద్యులు తెలిపారు. హెచ్‌పీబీ శస్త్ర చికిత్స, కాలేయ మార్పిడి, పాంక్రియాటైటిస్ శస్త్ర చికిత్సలో సాంకేతిక పరోగతి అంశాపై కాన్ఫరెన్స్ జరిగినట్లు తెలిపారు. డాక్టర్‌లు ఉమాపతి చౌదరి, ప్రకాష్‌చవల, అనిల్‌కుమార్, అనపర్తి శ్రీనివాసరావు డాక్టర్ ఉప్పలపాటిని అభినందించారు.

తప్పుడు ఓట్లు చేర్పిస్తే క్రిమినల్ కేసులు

దర్శి: నియోజకవర్గంలో ఎవరైనా ఉద్దేశ పూర్వకంగా 5 కంటే ఎక్కువగా ఓట్లు కొత్తగా చేర్పించేందుకు, లేక తొలగించుటకు ప్రయత్నించిన దరఖాస్తులు సరైనవి కాదని తేలితే వారిపై క్రిమినల్ కేసులు పెడతామని నియోజకవర్గ ఎన్నికల అధికారి యంవీఎస్ లోకేశ్వరరావు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం పార్టీల నాయకులతో మాట్లాడారు. కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.